మహానాడులో...



తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. రెండోరోజు బుధవారం జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడుతోపాటు ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఎన్టీఆర్.. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

శ్రీకాకుళం కలెక్టరేట్, మే 28(ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక.. నందమూరి తారక రామారావు అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా శ్రీకాకుళంలోని ఏడురోడ్ల కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే అంబేడ్కర్ ఆడిటోరియంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ ప్రసంగించారు. 'నాది మహారాష్ట్ర. చదువుకునే రోజుల్లోనే ఎన్టీఆర్ గురించి విన్నాను. ఆయన నిజాయితీపరుడు, దూరదృష్టి గల నాయకుడు. రాష్ట్రంలో పింఛను పథకానికి నాంది పలికారు. స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. భూస్వామ్య సిస్టమ్‌ను తొలగించి, మండల వ్యవస్థనుతీసుకువచ్చి, పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువచ్చిన మహనీయుడు. ప్రజావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి, విప్లవాత్మకమైన సామాజిక చైతన్యానికి నాంది పలికిన వ్యక్తి' అని కలెక్టర్ ప్రశంసించారు. ముందుగా వేదికపై అతిథులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎన్టీఆర్ జీవిత చరిత్ర పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురు ప్రముఖుల ప్రసంగాలు, ఫొటో ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, ఆర్డీవో సాయిప్రత్యూష, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, గొండు స్వాతి, మాదారపు వెంకటేష్, జామి భీమశంకరరావు, కె.శ్రీహరి పాల్గొన్నారు.

డబ్బులిస్తే.. సిఫారసు!





● బదిలీల నుంచి తప్పించుకునేందుకు కొందరు ఉద్యోగుల యత్నం

● అసోసియేషన్ నుంచే నకిలీ లేఖలు

● ఏళ్లతరబడిగా ఒకేచోట పాతుకుపోయేందుకు కుయుక్తులు

● వైద్యఆరోగ్యశాఖలోనే అత్యధికం

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధం

శ్రీకాకుళం, మే 28(ఆంధ్రజ్యోతి): బదిలీల ప్రక్రియవేళ.. కొంతమంది ఉద్యోగులు అక్రమాలకు తెర తీస్తున్నారు. సిఫారసు లేఖలతో బదిలీల నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. జూన్ 2వ తేదీలోగా బదిలీల ప్రకియ ముగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే కొంతమంది ఉద్యోగులు.. ఏళ్లతరబడిగా ఒకే ప్రాంతంలో పాతుకుపోయిన వారికి బదిలీల అంశం కాస్త ఇబ్బందికరంగా మారింది. ఉపాధ్యాయుల బదిలీ మాదిరి.. ఇతర ఉద్యోగులకు కూడా 'జనరల్ అడ్మినిస్ట్రేషన్' డిపార్ట్‌మెంట్ కొన్ని నిబంధనలను జారీ చేసింది. ప్రతీ ప్రభుత్వ శాఖ జిల్లాల వారీగా సిబ్బంది బదిలీ అంశాలకు సంబంధించి ఎటువంటి నియమాలు పాటించాలన్నదీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉద్యోగ సంఘాల్లో ఆఫీస్ బేరర్స్‌కి కొన్ని మినహాయింపులు ఇచ్చింది. కానీ, యూనియన్లలో కీలక స్థానాల్లో ఉంటున్నవారు.. సభ్యత్వం.. వారి ఎన్నిక.. ఇతరత్రా వివరాలను స్పష్టంగా కలెక్టర్‌కు సమర్పించాలి. ఈ రీతిన జిల్లా వైద్యఆరోగ్య శాఖ, రెవెన్యూ, పంచాయతీరాజ్, ట్రెజరీ.. అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీల సందడి మొదలైంది.

● పాత తేదీలతో లేఖలు

ఏళ్ల తరబడి ఒకేచోట విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు ఈ బదిలీల్లోనూ కదలకుండా ఉండేందుకు, లేదా అదే ప్రాంతంలో కొనసాగేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. గతేడాది అక్టోబర్‌తో కాలపరిమితి ముగిసినా.. జిల్లా యూనియన్ కు ఎన్నిక నిర్వహించలేదు. కొత్త కార్యవర్గం లేదు. కానీ.. ఉద్యోగుల బదిలీల సందడి ఆరంభం కావడంతో.. ఆ యూనియన్‌కు మొన్నటి వరకు ప్రాతినిథ్యం వహించిన.. ఓ రిటైర్డ్ ఉద్యోగి అన్నీతానై చక్రం తిప్పేస్తున్నారు. పాత తేదీలతో యూనియన్ తరఫున సిఫారసు లేఖలు ఇచ్చేస్తున్నారు. ఫలానా సంవత్సరం నుంచి యూనియన్‌లో కొనసాగుతూ.. ఫలానా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారంటూ.. సిఫారసు లేఖలో పేర్కొన్నారు. తద్వారా ఆ ఉద్యోగికి బదిలీ నుంచి మరో మూడేళ్ల మినహాయింపు కలిగేలా లేఖలు ఇచ్చేశారు. ఈ లేఖలు.. అదే యూనియన్‌లో ఇతర (మిగతా 6వ పేజీలో..)



వజ్రపుకొత్తూరు: పూడిజగన్నాథపురంలో ఇంట్లోకి చేరిన వరదనీరు..

జిల్లావ్యాప్తంగా ముసురు

● కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం

● పొలాల్లోకి చేరిన వర్షపు నీరు

6లో

తవ్వి వదిలేశారు

● కల్వర్టు నిర్మాణంలో జాప్యం

● రాకపోకలకు అవస్థలు పడుతున్న ప్రజలు

6లో

బాత్‌రూమ్‌లో సెల్‌ఫోన్ కెమెరా

● మహిళా ఉద్యోగుల వీడియోలు చిత్రీకరణ

● రెవెన్యూ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ లీలలు

● ఉద్యోగిని ఫిర్యాదుతో పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

● కలెక్టర్ కార్యాలయానికి సరెండర్



సన్యాసిరావు

పొందూరు, మే 28(ఆంధ్రజ్యోతి): పొందూరు రెవెన్యూ కార్యాలయంలో ఏళ్ల తరబడి సాగుతున్న ఓ కంప్యూటర్ ఆపరేటర్ బాగోతం బట్టబయలైంది. బాత్‌రూమ్‌లో మహిళా ఉద్యోగుల వీడియోలను చిత్రీకరిస్తున్నట్టు ఓ ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతని లీలలు వెలుగుచూశాయి. ఈ మేరకు కేసు నమోదు కాగా.. ఆ ఆపరేటర్‌ను కలెక్టర్ కార్యాలయానికి తహసీల్దార్ సరెండర్ చేశారు. వివరాల్లోకి వెళితే.. పొందూరు మండలంలోని ఒక మహిళా వీఆర్వో మ్యుటేషన్ ఫైల్ పట్టుకుని బుధవారం పొందూరు రెవెన్యూ కార్యాలయానికి (మిగతా 6వ పేజీలో..)

బుకీలు సరే.. కింగ్‌లు ఎక్కడ?

● జిల్లాలో జోరుగా క్రికెట్ బెట్టింగ్

● ప్రతిరోజూ రూ.కోట్లలో లావాదేవీలు

● మోసపోతున్న వారిలో యువతే అధికం

● పోలీసుల అదుపులో 9 మంది బుకీలు!

● నిర్వాహకులను పట్టుకుంటారా?



శ్రీకాకుళం క్రైం, మే28 (ఆంధ్రజ్యోతి): ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) తుది దశకు చేరుకున్న వేళ.. జిల్లాలో బెట్టింగ్‌లు మరింత జోరుగా సాగుతున్నాయి. బెట్టింగ్ వలలో పడి చాలామంది బతుకులు ఛిద్రమవుతున్నాయి. బుకీలు యువతే లక్ష్యంగా పండర్స్ (బెట్టింగ్ కాసేవాళ్లు) కోసం గాలం వేసి.. వారిని బెట్టింగ్‌ల వైపు ఆకర్షిస్తున్నారు. చాలామంది బెట్టింగ్‌లకు పాల్పడి.. ఆర్థికంగా నష్టపోతున్నారు. కొంతమంది అప్పుల పాలై ఎవరికీ చెప్పుకోలేక మానసిక వేదన పడుతూ ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు బుకీలపై ప్రత్యేక నిఘా పెట్టారు. శుక్రవారం రాత్రి నుంచి ఇప్పటివరకూ 9 మందిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. అయితే బెట్టింగ్‌లు ఎక్కడ? వారు ఎక్కడి నుంచి నడిపిస్తున్నారు? వారిని పోలీసులు పట్టుకుంటారా? బుకీలతోనే సరిపెడతారా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

● ఓడినా.. గెలిచినా వారికే లాభం

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌ల వ్యాపారం రూ.కోట్లలో సాగుతోంది. క్రికెట్ బెట్టింగ్.. పట్టణాల్లోనే కాకుండా గ్రామస్థాయికి కూడా చేరుకోవడం ఎంతో ఆందోళన కలిగిస్తోంది. చేతుల్లో సెల్‌ఫోన్ ఉంటే చాలు.. యువత నేరుగా లోటస్, లార్డ్స్, 24/7 వంటి అనేక ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల్లో నమోదై పందెం కాస్తూ మోసపోతున్నారు. చిన్న మొత్తాలతో మొదలైన ఈ బెట్టింగ్‌కు.. యువకులు బానిసై చివరకు ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రతీ మ్యాచ్‌కు, బంతి.. బంతికీ అంచనాలు వేస్తూ.. బుకీల ఆధ్వర్యంలో బెట్టింగ్‌లు కాస్తున్నారు. మ్యాచ్ మొదలవగానే రెండు టీమ్‌లపై బోత్-80 అంటూ రూ.లక్ష పందెం కాసిన వ్యక్తికి గెలిస్తే రూ.1.80 లక్షలు ఇస్తారు. ఓడిపోతే రూ.లక్ష తీసేసుకుంటారు. అంటే ఓడినా, గెలిచినా బుకీలకు ఒక్కో బెట్టింగ్‌కు రూ.20వేలు లాభం అన్నమాటే. ప్రతీ మ్యాచ్‌లోను హీటింగ్, ప్లేయింగ్, ఫ్యాన్సీ వంటి పేర్లతో ప్రతీ బంతికీ పందెం కాస్తుంటారు. బెట్టింగ్ కాసే పండర్స్ క్రికెట్ గురు వంటి యాప్‌ల్లో క్రికెట్ విశ్లేషణలను లైవ్‌లో చూస్తూ బుకీలతో ఫోన్‌లో మాట్లాడుతూ బెట్టింగ్‌లో పాల్గొంటున్నారు.

● వాట్సాప్ ద్వారా లింకులు..

బుకీలు ముందుగా ఎంచుకున్న పండర్స్‌తో మాట్లాడుకుని వారికి రహస్యంగా తమ వాట్సాప్ నెంబర్ ద్వారా కొంత డబ్బులను డిపాజిట్ చేయించుకుంటారు. డిపాజిట్ చేసిన మొత్తానికి మాత్రమే వారు పండర్స్ బెట్టింగ్ పాల్గొనేలా జాగ్రత్తలు తీసుకుంటారు. తొలుత బుకీలు సొమ్ము తీసుకున్న వెంటనే వాట్సాప్ ద్వారా లింకులు పండర్స్‌కు పంపిస్తారు. బెట్టింగ్‌లో డబ్బులు అయిపోతే వెంటనే ఈ లింక్ ఆగిపోతుంది. మళ్లీ డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈ లింక్ రీ యాక్టివేట్ అవుతుంది. దీంతో మ్యాచ్ మధ్యలో డబ్బులు కోల్పోయిన పండర్స్ తీవ్ర భావోద్వేగానికి గురవుతున్నారు. మళ్లీ తాము పోగొట్టుకున్న సొమ్మును వెనక్కి తెచ్చుకునేందుకు కొందరు, అత్యాశకు పోయి ఇంకొందరు అప్పులు చేస్తూ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. చివరికి తీవ్రంగా నష్టపోయి లబోదిబోమంటున్న ఘటనలు జిల్లాలో కోకొల్లలు.

● పోలీసుల విచారణ..

జిల్లాలో పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి, నరసన్నపేట వంటి పట్టణాల్లో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. దీనిపై ఎస్పీ మహేశ్వరరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. పోలీసు బృందాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల్లో మొత్తం 9 మంది బుకీలను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపడుతున్నారు. దీంతో మరికొంత మంది పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. తీగ లాగితే డొంక కదిలినట్లు, శ్రీకాకుళం నుంచి ఈ లింకులు విశాఖపట్నానికి చేరాయి. అక్కడ ఇద్దరు పోలీసులు విచారణ చేస్తున్నట్టు సమాచారం. అయితే పోలీసులు బుకీలను అరెస్టులతోనే సరిపెడతారా? అన్న చర్చ సాగుతోంది. బెట్టింగ్‌ను నడిపిస్తున్న వారి కోసం గాలిస్తున్నామని చెబుతున్నా.. వారిని అరెస్టు చేస్తారన్న అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, సంస్థ ప్రతినిధులు

'మూలపేట'లో మరో పరిశ్రమ

● రూ.2వేల కోట్లతో 'గ్రీన్ అమ్మోనియా'

టెక్కలి, మే 28(ఆంధ్రజ్యోతి): సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు సమీపంలో మరో పరిశ్రమ ఏర్పాటు కానుంది. 200 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)కు చెందిన యాన్నా కంపెనీ గ్రీన్ అమ్మోనియా తయారీ పరిశ్రమ నెలకొల్పనున్నారు. ఈమేరకు అవసరమైన స్థలాన్ని సంస్థ ప్రతినిధులు, అధికారులు బుధవారం పరిశీలించారు. పోర్టుకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములు, ఉప్పు భూములను ఆర్డీవో కృష్ణమూర్తి, ఏపీ మారిటైం బోర్డు ఏఈ భానూజీ, యాన్నా సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఈ పరిశ్రమ స్థాపనకు అవసరమైన విద్యుత్‌ను (మిగతా 4వ పేజీలో..)

ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌లేవీ?

● వినతులిచ్చినా స్పందించిన రైల్వే అధికారులు

● ఇదీ పూండి రైల్వేస్టేషన్ దుస్థితి

6లో

వర్షాకాలం వస్తే భయమే!

● పెరుగుతున్న విద్యుత్ ప్రమాదాలు

● పదుల సంఖ్యలో మరణాలు

● జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు



మెళియాపుట్టి, మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు పెరుగుతున్నాయి. విద్యుత్ షాక్‌కు గురై ఏటా పది నుంచి 20 మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నారు. విద్యుత్ వినియోగంపై అవగాహన లేక.. కొంతమంది ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గాలులకు విద్యుత్ తీగలు తెగిపడిపోవడంతో చూసుకోకుండా వాటిబారిన కొందరు పడుతున్నారు. అలాగే ఇళ్లలో విద్యుత్ ఉప కరణాలు కూడా మరమ్మతులకు గురై కొన్ని సందర్భాల్లో షాక్ కొడుతున్నాయి. కొన్నిచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ గోడలు లేక.. మేతకు వెళ్లిన సమయంలో పశువులు వాటి బారిన (మిగతా 6వ పేజీలో..)

క్వింటాకు రూ.69

● ధాన్యానికి కనీస మద్దతు ధర పెంపు

● జిల్లాలో రైతులకు రూ.60.72కోట్ల లబ్ధి

● పెట్టుబడితో పోల్చితే.. 'మద్దతు' తక్కువేనని అన్నదాతల అసంతృప్తి

టెక్కలి, మే 28(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం వివిధ పంటలకు మద్దతు ధర పెంచింది. జిల్లాలో ప్రధానంగా సాగు చేసే వరి పంటకు సంబంధించి క్వింటా ధాన్యానికి రూ.69 పెంచుతూ.. బుధవారం కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. అలాగే జొన్న క్వింటాకు రూ.328, రాగులకు రూ.596, వేరుశనగకు రూ.480, మొక్కజొన్నకు రూ.175, కందిపప్పుకు రూ.450, మినుములకు రూ.400, పొద్దుతిరుగుడు రూ.441, పత్తి రూ.589 పెంచినట్టు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవి వెల్లడించారు. కాగా.. ఇతర పంటలతో పోల్చితే.. ధాన్యానికి కనీస మద్దతు ధర చాలా తక్కువని రైతులు పెదవి విరుస్తున్నారు.

● జిల్లాలో లక్షా54వేల హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. గతేడాది ఖరీఫ్‌లో 8.80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. క్వింటా ధాన్యం రూ.2,300కు విక్రయించగా.. ఈసారి కేంద్ర ప్రభుత్వం దీనికి అదనంగా మద్దతు ధర రూ.69చొప్పున పెంచింది. ఈ మేరకు జిల్లాలో రైతులకు రూ.60.72 కోట్ల మేర అదనపు (మిగతా 6వ పేజీలో..)





సూర్యమహల్ థియేటర్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

ధరల పట్టికలు లేవు.. డ్రింక్‌లు విడిగా విక్రయం

● శ్రీకాకుళంలో సినిమా థియేటర్ తనిఖీ

● లోపాలను గుర్తించి నోటీసులు

5లో



వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకావిష్కరణ



వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ బుక్ చూస్తున్న అచ్చెన్నాయుడు



వేదికపై ఎమ్మెల్యే ఆర్.మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



రక్తదానం చేసిన వారికి షీల్డు అందిస్తున్న దృశ్యం





పసుపు జాతర

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడపగడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు జనజాతరను తలపిస్తోంది. రెండోరోజు బుధవారం సైతం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందల కిలోమీటర్ల నుంచి యువకులు సైకిళ్లపై వచ్చి టీడీపీపై తమ అభిమానం చాటుకున్నారు. యువతులు, మహిళలు పసుపుచీరలు, పచ్చ తలపాగాలతో సందడి చేశారు. దాదాపు లక్షమందికి భోజన ఏర్పాట్లు చేశారు. 'ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ అందరూ భోజనాలను ఆస్వాదించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం'పాదయాత్ర అనుభవాలతో తీసుకొచ్చిన 'వాయిస్ ఆఫ్ నారా లోకేశ్' పుస్తకాన్ని నారా చంద్రబాబు ఆవిష్కరించడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కడప నగరం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, వాహనాలతో కిటకిటలాడింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





మహానాడులో ప్రత్యేక ఆకర్షణ ఎన్టీఆర్ వేషధారి..



మంత్రి సవిత ఆధ్వర్యంలో అనంతపురం నుంచి సైకిళ్లపై వచ్చిన కార్యకర్తలు





నోరూరించే వంటలు రెడీ...



మహానాడు ప్రాంగణం వద్ద వాహనాల రద్దీ



అనంతపురం నుంచి సైకిల్ ర్యాలీగా వచ్చిన వారితో మహిళలు



మేము విజిలేస్తే...



కార్యకర్తల ఉత్సాహం..



రక్తదానం చేస్తున్న కార్యకర్తలు



పోలీసు తనిఖీలు

వేడుకగా ఎన్టీఆర్ జయంతి

మహా నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతిని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి..నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల్లో పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.

\- ఆంధ్రజ్యోతి బృందం



ఆమదాలవలస:ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



అరసవల్లి: టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద...



పాతపట్నం: ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు



ఇచ్ఛాపురం: ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పట్టణ నాయకులు



రణస్థలం: ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్ తదితరులు



పలాస/కాశీబుగ్గ: టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ తదితరులు



ఎచ్చెర్ల: బీఆర్ఏయూలో...



టెక్కలి: సబ్‌కలెక్టర్ కార్యాలయంలో...



టీడీపీ శ్రేణులతో కేంద్రమంత్రి రామ్మోహన్



లోకేష్‌తో నరసన్నపేట ఎమ్మెల్యే రమణమూర్తి

మహానాడులో ఉత్సాహంగా..

కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో రెండో రోజు బుధవారం జిల్లాకు చెందిన నేతలు, కార్యకర్తలు సందడి చేశారు. పార్టీ అధినేత చంద్రబాబును, మంత్రి లోకేష్‌ను అభినందించారు. వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన దివంగత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నిరూపితమైందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచానికి చూపిస్తున్నారని అన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ అడుగుజాడల్లో టీడీపీ పూర్తి స్థాయిలో ప్రజల అభిమానం సంపాదించుకుంటోందని ప్రశంసించారు.

\- ఆంధ్రజ్యోతి బృందం



మాట్లాడుతున్న శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస ఎమ్మెల్యేలు, గొండు శంకర్, కూన రవికుమార్, గౌతు శిరీష

చంద్రబాబును కలిసిన సిక్కోలు సైకిల్ యాత్రికులు

రణస్థలం, మే 28 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో చిత్తూరు జిల్లా పుంగనూరులో తీవ్ర అవమానాలకు గురైన శ్రీకాకుళం జిల్లా నారువ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఎన్.రామకృష్ణ, చిన్న రామసూరి, ఎన్.ఆదినారాయణ, బి.పెంటయ్య, ఎన్.సుందరరావు, ఎస్.రమేష్‌లు బుధవారం పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్‌ను కలుసుకున్నారు. 2023 అక్టోబరులో చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ వీరు కుప్పం వరకూ సైకిల్ యాత్ర చేపట్టడానికి నిర్ణయించుకున్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి సైకిల్‌యాత్ర ప్రారంభించారు. పుంగనూరుకు చేరేసరికి అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు సైకిల్ యాత్రను అడ్డుకున్నారు. సైకిల్‌పై ఉన్న జెండాలను తొలగించారు. వారి దుస్తులను సైతం తొలగించే ప్రయత్నం చేశారు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం రేకెత్తించింది. కూటమి అధికారంలోకి రావడం.. మహానాడు జరుగుతుండడంతో పుంగనూరులో ఆగిన చోటు నుంచి వీరు మళ్లీ సైకిల్ యాత్రను ప్రారంభించారు. కడపలోని మహానాడు ప్రాంగణానికి చేరుకున్న టీడీపీ కార్యకర్తలు చంద్రబాబుతోపాటు మంత్రి లోకేష్‌ను కలిశారు. ఇరువురు నేతలూ వారిని అభినందించారు. వారి వెంట విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.





చంద్రబాబు, లోకేష్‌తో మాట్లాడుతున్న టీడీపీ కార్యకర్తలు

మహానాడులో రూ.10లక్షల విరాళం

పాతపట్నం, మే 28(ఆంధ్రజ్యోతి): కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో రెండో రోజు బుధవారం జరిగిన కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10 లక్షల చెక్కును పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. మహానాడులో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు, పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే సందడి చేశారు.



మంత్రి నారా లోకేష్‌తో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

'మూలపేట'లో మరో పరిశ్రమ

(మూడో పేజీ తరువాయి)

తామే గ్రీన్ ఎనర్జీ ద్వారా తయారు చేసుకుంటామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అలాగే సముద్రం నుంచి అవసరమైన సాల్ట్‌వాటర్‌ను పైపులైన్ ద్వారా వినియోగించుకుంటామన్నారు. ఇక్కడ తయారైన గ్రీన్ అమ్మోనియా లిక్విడ్ హ్యాండ్లింగ్ కార్గో షిప్ ద్వారా ఇతర దేశాలకు పంపిణీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పరిశ్రమ వలన ఎటువంటి దుష్ఫలితాలు ఉండవని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

17 కేంద్రాల్లో ఆధార్ సేవలు

● పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు

శ్రీకాకుళం కలెక్టరేట్, మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 17 కేంద్రాల్లో తపాలా శాఖ ద్వారా అన్ని రకాల ఆధార్ సేవలను అందిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ వండాన హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం, టెక్కలి, ఆమదాలవలస ప్రధాన తపాలా కార్యాలయాలు, రాజాం, పొందూరు, ఎస్ఆర్ పురం, జేఆర్‌పురం, అరసవల్లి, గార, హిరమండలం, కొత్తూరు, నరసన్నపేట, కోటబొమ్మాళి, కాశీబుగ్గ, పలాస, సోంపేట, మందస ఉప తపాలా కార్యాలయాల్లో అన్ని వయసుల వారికి కొత్తగా నమోదు, పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడీ తదితర వివరాల మార్పులు, చేర్పులు, నమోదుచేస్తున్నట్లు పేర్కొన్నారు.

రాఘవేంద్ర స్వామి మఠం వార్షికోత్సవం

శ్రీకాకుళం కల్చరల్, మే28(ఆంధ్రజ్యోతి):శ్రీకాకుళంలోని పొన్నాడ బ్రిడ్జి వద్ద ఉన్న రాఘవేంద్ర స్వామి మఠంలో బుధవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసంధుల ఆరాధన మహోత్సవం, స్వామి వారికి సుప్రభాతసేవ, పంచామృత అభిషేక విశేషఅర్చన జరిపారు. అనంతరం స్వామి వారికి అలంకరణ సేవ ప్రధాన అర్చకులు ముద్దల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో మధ్వ సిద్ధాంత వేదవిజ్ఞానమండలి ప్రతినిధులు జమ్మి వెంకటేశ్వరరావు, కడప సురేష్ చట్టి వెంకటరమణరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో ధ్యానాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ



ఇచ్ఛాపురం: ధ్యానాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన దృశ్యం

ఇచ్ఛాపురం, మే28(ఆంధ్రజ్యోతి):ఇచ్ఛాపురంలోని సత్యసాయి మందిరం పక్కన గొల్లవీధిలో నిర్మించిన ధ్యానాంజనేయ విగ్రహాన్ని బుధవారం ప్రతిష్ఠించారు.విగ్రహ నిర్వాహకులు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రాజు ఆధ్వర్యంలో నారాయణరావు దంపతులతోపాటు మరో ఆరు జంటలు ప్రతిష్ఠతోపాటు హోమాలు నిర్వహించాయి.బాహుదానది నుంచి కలశాలతో మహిళలు తీసుకొచ్చిన నదీ జలాలతో జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గొనకపాడులో..

సోంపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొనకపాడులో బుధవారం భూలోకమాత ఆలయాన్ని పునఃప్రతిష్ఠించారు. అర్చకులు పూర్ణచంద్ర పాణిగ్రాహి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కంచిలిలో చింతామణి అమ్మవారి..

కంచిలి, మే 28 (ఆంధ్రజ్యోతి):కంచిలి ఎఫ్‌సీ గోదాం సమీపంలో చింతామణి అమ్మవారి ఆలయాన్ని గ్రామస్థులు బుధవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

నేటి నుంచి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు

జి.సిగడాం, మే 28(ఆంధ్రజ్యోతి): జి.సిగడాంలోని అసిరితల్లి అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం ప్రారంభంకానున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మూడురోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాలను ముర్రాటలతో తిరువీధి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బురిడి కంచరాంలో బలప్రదర్శన పోటీలు



వెయిట్‌లిఫ్టింగ్ పోటీలో పాల్గొన్న క్రీడాకారుడు

పొందూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురిడి కంచరాంలో 45 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ పురస్కరించుకుని బుధవారం జిల్లా స్థాయి బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా వెయిట్‌లిఫ్టింగ్, సంగిడీలు, విసురుగుండు, తీత సంగిడి, ఈడుపుసంగిడి క్రీడా పోటీలు ఏర్పాటుచేశారు.

షిర్డీలో నృత్యప్రదర్శన



నృత్య ప్రదర్శన చేస్తున్న నీరజా బృందం

శ్రీకాకుళం కల్చరల్,మే 28 (ఆంధ్రజ్యోతి):శ్రీకాకుళానికి చెందిన శ్రీఅభినయ నృత్య నికేతన్‌కు చెందిన డాక్టర్ నీరజా సుబ్రహ్మణ్యం శిష్యబృందం షిర్డీ సంస్థానంలో బుధవారం వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం ఆధ్వర్యంలో సాయి శతాబ్ది ఉత్సవాల్లో శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించింది. ఈ సందర్భంగా షిర్డీ సాయి సంస్థాన నిర్వాహకులు నృత్య దర్శకురాలు నీరజకు సత్కరించారు. అనంతరం నీరజ శిష్య బృందానికి బహుమతి ప్రదానం చేశారు.

జపాన్‌లో జుగల్బందీ

శ్రీకాకుళం కల్చరల్, మే 28 (ఆంధ్రజ్యోతి):శ్రీకాకుళంలోని శివనృత్యం నికేతన్ నృత్య దర్శకుడు రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్య బృందం జపాన్‌లో జుగల్బందీ ప్రదర్శన నిర్వహించింది. అంతర్జాతీయ సమగ్రత ఉత్సవాల్లో భాగంగా థాయిలాండ్-భారత్ నృత్య కళాకారులు కలిసి ప్రదర్శించిన జుగల్బందీ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ప్రదర్శనను అభినందిస్తూ థాయిలాండ్, భారత నిర్వాహకులు శ్రీకాంత్ శిష్య బృందాన్ని సత్కరించారు.



జుగల్బందీ నృత్యం ప్రదర్శిస్తున్న శ్రీకాంత్ శిష్య బృందం

ధరల పట్టికలు లేవు.. డ్రింక్‌లు విడిగా విక్రయం

● లోపాలను గుర్తించడంతో యాజమాన్యానికి నోటీసులు

● శ్రీకాకుళంలో సినిమా థియేటర్‌ను తనిఖీ చేసిన అధికారులు

శ్రీకాకుళం, మే 28(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలో ఓ సినిమా థియేటర్‌లో అధికారుల బృందం బుధవారం తనిఖీచేసింది. ఈ సందర్భంగా టిక్కెట్ల ధరలు ప్రస్తుతం విక్రయంపై పరిశీలించింది. పారదర్శకంగా ఉన్నదీ లేనిదీ ఆరాతీసింది. శానిటేషన్ మెరుగ్గా లేకపోవడం, కూల్‌డ్రింక్‌లను విడిగా(పరిమాణానికి తగ్గట్టులేకపోవడం) విక్రయిస్తుండడం, ధరలు పట్టిక లేకపోవడం వంటి లోపాలను ఆ బృందం గుర్తించింది. అలాగే థియేటర్‌లో విక్రయించేందుకు అవసరమైన ఫుడ్ లైసెన్స్ కాలపరిమితి ముగిసినట్లు అధికారులు గుర్తించారు. ఈవిషయాన్ని సిబ్బందే అధికారులకు వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా సినిమా థియేటర్ల తనిఖీచేస్తున్న విషయం విదితమే. ఇందులోభాగంగా శ్రీకాకుళంలోని సూర్య మహల్ సినీ థియేటర్‌లో ఆర్డీవోసాయిప్రత్యూష ఆధ్వర్యంలో ఆహార కల్తీ నియంత్రణ, తూనికలు కొలతలు, మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్, పోలీసు అధికారులు బృందం తనిఖీ నిర్వహించింది. మొత్తం థియేటర్‌లో గుర్తించిన లోపాలను నివేదిక రూపంలో ఆర్డీవో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు అందజేశారు. ఈ మేరకు థియేటర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. దాడుల్లో వెయిట్స్ అండ్ మెజర్స్ అధికారి రాజారమణ, మునిసిపల్ హెల్త్ అధికారి సుధీర్, ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మి, వన్‌టౌన్ ఎస్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై శిక్షణ

ఆమదాలవలస, మే 28 (ఆంధ్రజ్యోతి): కొత్తూరు, భామిని, సీతంపేట మండలాల్లోని గిరిజన రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం,గిరిజన అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ప్రోట్రేల ద్వారా పసుపు నారు మొక్కలు పెంచుకొనేవిధానంపై బుధవారం శిక్షణ నిర్వహించారు. ఈ మేరకు కేవీకే కో-ఆర్డినేటర్ కె.భాగ్యలక్ష్మి రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాస్త్రవేత్తవి.హరికుమార్ పసుపునారు మొక్కల తయారీ విధానంపై వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అనూష, బాలకృష్ణ, సునీత, కిరణ్ పాల్గొన్నారు.

ఆనందపురం కిటకిట

● పండుగవేళ కిక్కిరిసిన జనం

● గంటల కొద్దీ స్తంభించిన ట్రాఫిక్

జి.సిగడాం, మే 28(ఆంధ్రజ్యోతి): ఆనందపురం గ్రామదేవత అసిరితల్లి చంద్రమాణిక్యాలమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామం కిక్కిరిసిపోయింది. రాకపోకలకు ఒకే రహదారి కావటంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన జనంతో కిక్కిరిసిపోయింది. వీధులు కిటకిటలాడాయి. రాకపోకలకు ఇబ్బందులు కలగటంతో చిన్నారులు, వృద్ధులు అవస్థలకు గురయ్యారు. గ్రామం నుంచి బయటకు రావాలన్నా.. ఊరిలోకి చేరుకోవాలన్నా గంటల కొద్దీ వేచి ఉండాల్సి వచ్చింది. రాజాం-చిలకపాలెం ప్రధాన రహదారిలో ఇటు సంతవురిటి వరకు అటు పొందూరు వరకు రెండేసి కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవటంతో ట్రాఫిక్ స్తంభించింది. వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.



రాజాం- చిలకపాలెం ప్రధాన రహదిరిపై ట్రాఫిక్ జాం

డి.గొనపపుట్టుగలో కొట్లాట

కవిటి, మే28(ఆంధ్రజ్యోతి): మండలంలోని డి.గొనపపుట్టుగలో ఓ వర్గానికి చెందిన ఒకే కుటుంబంలోని ఇరుపక్షాలు బుధవారం కొట్లాటకు దిగాయని ఎస్ఐ వి.రవివర్మ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు..ఒకే కుటుంబానికి చెందిన బోనెల హరికృష్ణ బి.రవికుమార్, టి.ధనలక్ష్మి, టి.సరోజిని, భారతి,టి.పవన్ మధ్య ఆస్తితగాదాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో బుధవారం తోటలో పడిన కొబ్బరికాయలు తీసుకునే విషయంలో బోనేల హరికృష్ణతో మిగిలిన వారికి గొడవ ప్రారంభమైంది. ఆ సమయంలో ఒకరిపై మరొకరు కారంగుండ, కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈదాడిలో హరికృష్ణతోపాటు మహిళకు గాయాలయ్యాయి. వీరిని కవిటి ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా ప్రథమచికిత్స అనంతరం బరంపురం తరలించారు. ఇరుపక్షాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సచివాలయానికి ఇంటర్నెట్

బూర్జ, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాళపర్తి సచివాలయానికి ఇంటర్నెట్‌ను జనసేననాయకుడు కోరుకొండ మల్లేశ్వరరావు బుధవారం సమకూర్చారు.ఐదేళ్లుగా ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందడంలేదని నాయకులు బగాది శ్రీరామ్మూర్తి, రామినాయుడు ద్వారా తెలుసుకుని కల్పించారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధే ధ్యేయం

● ఇళ్లు, మౌలిక వసతులకు పెద్దపీట ● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, మే 28(ఆంధ్రజ్యోతి): గిరిజనుల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎం జన్‌మన్ పథకం కింద ఆదివాసీలకు సురక్షిత గృహాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషకాహారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సీతంపేట ఐటీడీఏ ద్వారా 551 గ్రామాల్లో 1742 గృహాలు మంజూరుచేసినట్లు తెలిపారు. గిరిజన గ్రామాల్లో 13.70 కిలోమీటర్ల మేర రహదారులకు రూ.10.24 కోట్లు, 26 తాగునీటి పథకాలకు రూ.2.93కోట్ల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. 27 అంగన్‌వాడీ కేంద్రాలు, 15 బహుళార్థక కేంద్రాలు, మూడు హాస్టళ్ల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 551 గిరిజన ఆవాసాలకు విద్యుద్దీకరణ జరిగిందని, 26 బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.38 వనధన్ వికాస కేంద్రాలు మంజూరు కాగా అన్నీ పనిచేస్తున్నాయని తెలిపారు. 258 గ్రామసభల ద్వారా 5211 ఆధార్ కార్డులు, 1345 ఆయుష్మాన్ భారత్ కార్డులు, 45 జనధన్ యోజన, 27 మాతృ వందన యోజన, 166 అటవీ హక్కుల చట్టాలు, 3564 కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పీఎం జుగా కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధిలో భాగంగా సీతంపేట ఐటీడీఏ పరిధిలోని పెద్దమడి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, వెన్నెలవలస, బొమ్మిక పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ మూడు పాఠశాలల్లో రూ.2.20కోట్లతో తరగతి గదులను నిర్మిస్తామని పేర్కొన్నారు. రూ.7.17 కోట్లతో వసతిగృహ భవనాలు, రూ.2.70కోట్లతో ఉపాధ్యాయులు, సిబ్బందికి క్వార్టర్స్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే రూ.22లక్షలతో మూడు పాఠశాలల్లో ఫర్నీచర్ కొనుగోలుకు, రూ.1.06కోట్లతో మూడు పాఠశాలల్లో మరమ్మతులకు నిధులు మంజూరుచేసినట్లు పేర్కొన్నారు.ఇళ్లు, మౌలిక వసతులకు పెద్దపీట వేసినట్లు తెలిపారు.

శక్తియాప్‌పై మహిళలకు అవగాహన



శ్రీకాకుళం క్రైం: మహిళలకు శక్తియాప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శ్రీకాకుళం క్రైం, మే 28 (ఆంధ్రజ్యోతి):శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ, పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం శక్తిటీమ్ సిబ్బంది యాప్‌పై మహిళలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు అవగాహన కల్పించాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ యాప్‌పై ప్రయోజనాలు సేవలు తెలుసుకోవాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు.

ఆటోలకు సురక్ష యాప్ క్యూఆర్ కోడ్

బూర్జ, మే 28 (ఆంధ్రజ్యోతి): సురక్షా యాప్‌ను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఇటీవల ఆవిష్కరించారని ఎస్ఐ ప్రవల్లిక ప్రియ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆటోలకు సురక్షాయాప్ క్యూఆర్‌కోడ్‌ను జనరేట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు ఒంటరిగా ఆటోలో తిరిగే సమయంలో వారి సమాచారం తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్ ఉపయోగపడుతుందన్నారు.

●ఇచ్ఛాపురం, మే28(ఆంధ్రజ్యోతి): పాసింజర్‌కు ఆటో వివరాలు తెలుసుకొనేందుకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు ఏర్పాటుచేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం రూరల్ పరిధిలో గల ఆటో డ్రైవర్లకు క్యూర్‌కోడ్ స్టికర్లపై అవగాహన కల్పించి ఆటోలకు అతికించారు. ఆటో డ్రైవర్‌తో ఎటువంటి సమస్య వచ్చినా ఆటో ఎక్కిన పాసింజర్ క్యూఆర్‌కోడ్ స్టిక్కరును స్కాన్ చేసి వివరాలు తెలియజేస్తే సమస్య సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

50 శాతం రాయితీపై పశువుల దాణా

పాత శ్రీకాకుళం, మే28 (ఆంధ్రజ్యోతి):పాడి రైతులకు 50శాతం రాయితీపై పశువుల దాణాను సరఫరా చేస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.రాజగోపాలరావు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. 250 మెట్రిక్ టన్నుల పశువుల దాణా జిల్లాలోని పాడి రైతుల కోసం సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 50 మెట్రిక్ టన్నుల పశువుల దాణా సరఫరా చేశామని తెలిపారు. 50కిలోల దాణా సంచి మొత్తం దాణా యూనిట్ ధర రూ.1110 గాను రైతుల వాటాగా 555 రూపాయలు చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగి రెండు పాడి ఆవులు ఒక దూడ కలిగివున్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పశువులకు అన్ని అవసరమైన టీకాలు వేసి ఉండాలని పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీ నిష్పత్తిని పరిగణలోకి తీసుకుని లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.సమీకృత దాణా కావలసిన రైతులు దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో గాని పశువైద్యాధికారిని సంప్రదించాలని, భారత్ పశుధాన్ యాప్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



ఇచ్ఛాపురం: మహిళలకు అవగాహన కల్పిస్తున్న జూహిత

ఇచ్ఛాపురం, మే28(ఆంధ్రజ్యోతి):స్త్రీలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని పురుషోత్తపురం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు జూహిత పేర్కొన్నారు. బుధవారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని స్త్రీలకు కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. గర్భిణులు జాగ్రత్తలు పాటించాలని, రక్తహీనత లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మొదటి, రెండో బిడ్డ మధ్య గల సమయం పాటించడంపై వివరించారు. మహిళలు గర్భధారణ సమయంలో సుగర్, హైపర్ టెన్షన్, క్యాన్సర్ కోసం స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు కార్యక్రమంలో డాక్టర్ అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కిశోర బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

సరుబుజ్జిలి, మే 28 (ఆంధ్రజ్యోతి):రుతు క్రమ సమయంలో కిశోర బాలికలు పరిశుభ్రత పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సాహితీప్రియదర్శిని తెలిపారు.బుధవారం సరుబుజ్జిలి పీహెచ్‌సీలో ప్రపంచ రుతు క్రమ పరిశు భ్రతా దినోత్సవం పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. కార్య క్రమంలో సీహెచ్‌వో మోహన్‌రావు, హెచ్‌వీ లక్ష్మీబాయి, ఎంఎల్‌హెచ్‌పీ రుక్మిణి, నిర్మల, పార్వతీ పాల్గొన్నారు.

డీపట్టా భూముల్లో స్తంభాల తొలగింపు



సిమెంట్ స్తంభాన్ని తొలగిస్తున్న దృశ్యం

బూర్జ, మే 28(ఆంధ్రజ్యోతి):మండలంలోని అన్నంపేటలో కొందరి డీపట్టా భూముల్లో ఫెన్సింగ్ కోసం పాతిపెట్టిన సిమెంట్ స్తంభాలను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగరాపు సింహాచలం మాట్లాడుతూ గ్రామంలో తరతరాలుగా సాగులోఉన్న 25ఎకరాల్లో ఓ వ్యక్తి కొంతమందితో యంత్రాలతో చదును చేసి సిమెంట్ స్తంభాలను చుట్టూ పాతారని తెలిపారు.ఈనెల 21న తహసీల్దార్ కార్యాలయం వద్ద పేదలతో ధర్నా చేశామన్నారు. దళితులకు డీపట్టాలు ఇవ్వడం వాస్తవమని తేలిందని, ఆ డీపట్టా ఉన్న భూములను వారు సాగు చేసుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో పొన్నాడ గౌరమ్మ, దంతా శ్రీరాము, దన్నాన లక్ష్మి, సాకేటి అప్పారావు భట్న గణపతి, మజ్జి సూర్యనారాయణ, కూరాకు లక్ష్మి, నేతల వెంకటమ్మ, సాకేటి రమణమ్మ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF JUNIOR CIVIL JUDGE :: PALASA

I.A.190/25 IN O.S.NO. 35/2024

Ippili Damayanthi w/o late Tavitayya ...Plaintiff

Vs.

Belamara Vijaya and two others ...Defendants

3) Belamara Sagar, d/o late Mohana rao, Aged 28 years, D.No. 1-11, Palli sarathi village, Vajrapukotturu Mandalam, Srikakulam District.

Whereas the above named plaintiff filed the suit against the defendant no.3 before the Hon'ble court seeking for permanent injunction of below schedule property and despite repeated summons issued by the Hon'ble court, you are avoiding to take summons as such summons are ordered by publication fpr your appearance in the above matter at 10.30 a.m on 26/6/25 either in person or through an advocate, failing which the matter shall be determined in your absence as per law.

"A" SCHEDULE: Wet land situated at Srikakulam District, Kasinbugga sub registry, Palasa Mandalam, Talabadra village, patta No.156, S.No.236/5B Ac.0.32cents, 0.128 Hectors, S.No236/6 Ac.0.21cents, 0.084 hectors, S.No.236/7, Ac.0.17cents, 0.068 hectors one in total Ac.0.70 cents 0.280 hectors as such market value calculated on ac.0.70 cents of land only and **bounded by:** EAST: wet land of Tungana Lakshmi, SOUTH: wet land of Matta Parvathi, WEST: wet land of Gandubariki Ramanamma & Bade Vallamma, NORTH: wet land of Yejja Yerrayya.

"B" SCHEDULE: R.C.C. Slab house situated at Srikakulam District, Kasibugga subregistry, Palasa Mandalam, Talabadra Panchayat, Talabadra village, Patta. No.13, S.No.266/3, Northern row, Door No 4-1-36, East to West 12 feet or 3.658 meters, North to South 60 feet or 12.2 meters or 18.288 meters or 80 square yards or 66.890 square meters **bounded by:** EAST: Vacant site of Kantamma, WEST: Vacant site of Kantamma, NORTH: Vacant site of Kantamma, SOUTH:Road.

By order of the court
Smt. **H.Sudha Rani,**
B.Com.B.L.,Advocate
PALASA, SRIKAKULAM, A.P

Dt.28.05.2025
Palasa

జిల్లా వ్యాప్తంగా ముసురు

- కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం
- పొలాల్లోకి చేరిన వర్షపు నీరు
- ఖరీఫ్‌కు ఎంతో ఉపయోగమంటున్న రైతులు

జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవగా మరికొన్ని చోట్ల ముసురు ఏర్పడి చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. వర్షాలకు రోడ్లపై నీరు ప్రవహించగా పొలాల్లోకి చేరింది. దీంతో ఖరీఫ్ పనుల ప్రారంభానికి ఈ వర్షం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు రైతులు అభి ప్రాయపడుతున్నారు. ఇప్పటికే వరి నారుకు, ఎదలకోసం రైతులు పొలాలు సిద్ధం చేసుకోగా వర్షంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మందస మండలం కళింగదల్, డబార్సింగి, దామోదర సాగర్ రిజర్వాయర్‌లకు నీరు చేరుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. ఉద్దానంలో సైతం జీడి, కొబ్బరి తోటలకు వర్షం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు రైతులు చెబుతు న్నారు. వజ్రపుకొత్తూరు మండలం పూడి జగన్నాథపురంలో ఇళ్లలోకి నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్లలోకి చేరిన నీటిని పాత్రలతో బయటవేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. పోలాకి, మండలంలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వాణిజ్య పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

-ఆంధ్రజ్యోతి బృందం


జలుమూరు: పొలంలో చేరిన వర్షపు నీరు


పోలాకి: కూరగాయల విత్తనాలు వేసే పొలంలో చేరిన నీరు


వజ్రపుకొత్తూరు: సీతాపురం ఎర్ర చెరువులో చేరిన వర్షపు నీరు


సరుబుజ్జిలి: సరుబుజ్జిలి జంక్షన్‌లో చెరువును తలపిస్తున్న గొయ్యి


ఇచ్ఛాపురం: రోడ్డుపై చేరిన నీటిలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



కవిటి, హరిపురంలో కురుస్తున్న వర్షం



నరసన్నపేట లక్ష్మీనగర్, ఎచ్చెర్ల: ధర్మవరంలో రోడ్డుపై నిలిచిన నీరు

మద్యం దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

నరసన్నపేట, మే 28(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించేలా పర్యవేక్షణ చేయాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డి. శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన షాపులపై తగు చర్యలు తీసుకోవాలని, సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో సీఐ ఎస్‌వీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న డీసీ శ్రీకాంత్ రెడ్డి

ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు చేయించాలి

- డీసీహెచ్ఎస్ డా.కల్యాణ్‌బాబు


వైద్యులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ డా.కల్యాణ్‌బాబు

నరసన్నపేట, మే 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సామాజిక ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు చేయించాలని, దీనిపై గర్భిణుల తల్లిదండ్రులకు మరింత అవగాహన కలిగించాలని డీసీహెచ్ఎస్ డా.కల్యాణ్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. సర్జరీ ద్వారా జరిగే ప్రసవాలతో కలిగే అనర్థాలను వారికి వైద్యులు తెలియజేయాలన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యసేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో రావాలని, రెండో పూటలా రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసబాబు, పరిపాలన సూపరింటెండెంట్ రమణమూర్తి, ఏవో కాళీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

గోతులను పూడ్చిన లారీ యూనియన్ ప్రతినిధులు


అలికాం-బత్తిలి రోడ్డుపై క్రషర్ బుగ్గి వేసి చదును చూస్తున్న దృశ్యం

కొత్తూరు, మే 28(ఆంధ్రజ్యోతి): కొత్తూరు ప్రభుత్వ వసతి గృహానికి ఎదురుగా రోడ్డు గోతులతో నిండి దారుణంగా తయారైంది. ఈ గొయ్యిలో ఓ దివ్యాంగుడు తన వాహనంతో పడి గాయాలబారిన పడ్డాడు. దీంతో కొత్తూరుకు చెందిన నీలమణి దుర్గా లారీ యూనియన్ ప్రతినిధులు స్పందించి సొంత నిధులు వెచ్చించి బుధవారం క్రషర్ బుగ్గితో గోతులను కప్పించారు. ఆరు నెలలుగా రోడ్డుపై గొయ్యి ఏర్పడగా గడచిన వారం రోజులుగా కురిసిన వర్షాలకు మరింత దారుణంగా తయారైంది. దీంతో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని లారీ యూనియన్ ప్రతినిధులు స్పందించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

పోలాకి, మే 28(ఆంధ్రజ్యోతి): మబగాం విద్యుత్ సబ్‌స్టేషన్ ఈదులవలస ఫీడర్ వ్యవసాయ సెగ్రిగేషన్ పనులు చేపడుతున్నందున గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ జి.శంకరరావు, ఏఈ విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండద న్నారు. ఈ ఫీడర్ పరిధిలోని ఈదులవలస, చిన్నఈదులవలస, బూసయ్యపేట, రాళ్లపాడు, ముప్పిడి,దీర్ఘాశి, జనావానిపేట, కింజరాపువానిపేట, సంతలక్ష్మిపురం, తోటాడ, సన్యాసిరాజుపేట, కొండలక్కివలస గ్రామాలకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నామన్నారు. వినియోగదారులు గమనించి సహరించాలని వారు కోరారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

జలుమూరు (సారవకోట)/మందస, మే 28 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వక్తలు అన్నారు. బుధవారం సారవకోట, మందస ఎంపీడీవో కార్యాలయాల్లో యోగాంధ్ర-2025లో భాగంగా యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యాలయాల అధి కారులు, సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీ వోలు మోహన్‌కుమార్, వెంకట రమణ, ఎంఈవో ఎంవీరమణ, ఏవో రుషేశ్వరరావు, ఇఓపీఆర్‌డీ జయ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులిస్తే.. సిఫారసు!

(మూడో పేజీ తరువాయి)

ఉద్యోగులకు చిక్కాయి. ఎన్నిక జరపకపోగా.. కాలం చెల్లిన యూనియన్‌లో పాత తేదీలతో ఓ రిటైర్డ్ ఉద్యోగి ముడుపులు తీసు కుంటూ ఆఫీస్ బేరర్‌లుగా సిఫారసు లేఖలు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ఉద్యోగ సంఘాల పరిధిలో14 తాలూకాలు ఉండగా.. వీటన్నింటిలో భారీగా డబ్బులు వసూలు చేసి వారికి లేఖలు ఇచ్చేశారు. ఓ మహిళా ఉద్యోగి 13 ఏళ్ల నుంచి ఒకే స్థానంలో కొన సాగుతుండగా.. ఆమెను ఆఫీస్ బేరర్ కింద పరిగణించి.. యూనియన్ ద్వారా ప్రాధాన్యమిచ్చి బదిలీ చేయవద్దని లేఖ సిద్ధం చేశారు. ఈ విష యం ఇటీవల వెలుగులోకి వచ్చింది. మిగిలిన ఉద్యోగులు, ఇప్పటికే సంఘ పూర్వ ప్రతినిధులపై మండిపడుతున్న సిబ్బంది.. ఆధారాలతో బదిలీల ప్రక్రియలో తెరవెనుక జరుగుతున్న తతంగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతానికి వైద్యఆరోగ్యశాఖ పరిధిలో ఎక్కువ మంది ఇటువంటి సిఫారసులు యూనియన్ నుంచి పొందినట్లు విశ్వసనీయ సమాచారం.

కలెక్టర్ దృష్టి సారిస్తేనే..

ఈసారి ఉద్యోగ సంఘాల నుంచి అందే లేఖలు కలెక్టర్‌కు ఇవ్వాల్సి ఉన్నాయి. జిల్లావైద్య ఆరోగ్యశాఖతోపాటు.. ఇతర ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రత్యేకంగా యూనియన్ల బేరర్లుగా మినహాయింపు ఇవ్వాలనే లేఖలపై కలెక్టర్ మరింత దృష్టి సారించాలని కొంతమంది ఉద్యోగులు కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసేవారు.. అలాగే ఇతర ప్రాంతాల నుంచి పదోన్నతిపై వచ్చినవారికి, యూనియన్‌లో లేకపోయినా.. పాత తేదీలతో సిఫారసు లేఖలు సంపాదించడం వల్ల.. అర్హులైన ఉద్యోగులు బదిలీ విషయంలో అన్యాయానికి గురువుతున్నారని కొందరు వాపోతున్నారు. రెండేళ్ల కిందట వైద్యఆరోగ్యశాఖకు సంబంధించి బదిలీ అంశంలో ఇటువంటి లేఖలే సిద్ధమయ్యాయి. ఇప్పుడు కూడా బదిలీ అంశం పారదర్శకంగా జరగాలంటే మొత్తం శాఖల వారీగా సిఫారసు లేఖలను కలెక్టర్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

తవ్వి వదిలేశారు..

- కల్వర్టు నిర్మాణంలో జాప్యం
- రాకపోకలకు అవస్థలు పడుతున్న ప్రజలు

టెక్కలి, మే 28(ఆంధ్రజ్యోతి): నౌపడా-మెళియాపుట్టి రోడ్డు గోపినాథపురం వద్ద కల్వర్టుకు రంధ్రం పడగా ఆర్‌అండ్‌బీ అధికారులు చేపట్టాల్సిన మరమ్మతులకు బదులు విశ్వసముద్ర సంస్థ చేపట్టింది. అయితే నాలుగు రోజుల కిందట రోడ్డంతా తవ్వి పనులను మధ్యలో వదిలివేయడంతో ప్రజలు నరకాన్ని అనుభవిస్తున్నారు. నౌపడా-మెళియాపుట్టి రోడ్డు పైనుంచి మూలపేట పోర్టు నిర్మాణ పనులకు 40 నుంచి 60 టన్నుల బరువుతో పలు వాహనాలు మెటీరియల్ తరలిస్తుండడంతో ఈ కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. వాహన రాకపోకలకు తాత్కాలిక ఏర్పాట్లు చేయకుండా కల్వర్టు మొత్తం తవ్వేయడంతో నౌపడా-మెళియాపుట్టి రోడ్డులో పూండి వరకు, అటు సంతబొమ్మాళి, డీజీపురం, రావివలస గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కల్వర్టుకు దగ్గరగా ఆర్‌డబ్ల్యూఎస్ పైప్‌లైన్ ఉండగా సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. సబ్‌కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో నాలుగు రోజులుగా రాకపోకలు స్తంభించినా అధి కారులు స్పందించడం లేదు. దీనికి తోడు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పక్కనే ఉన్న చెరువు గట్టు తోవ కూడా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అంబులెన్స్‌లు, నౌపడ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. టెక్కలి రావాల్సిన ఆర్టీసీ బస్సులు గోపినాథపురం వరకే పరిమితమ య్యాయి. అత్యవస రంగా టెక్కలి రావాల్సిన వాహనాలు పది నుంచి 15 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈఈ రవికాంత్ వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా శుక్రవారం సాయంత్రాకి నౌపడా-మెళియాపుట్టి రోడ్డు స్టేట్ హైవే మార్గం ద్వారా వాహన రాకపోకలకు సౌకర్యం కల్పిస్తామన్నారు.


గోపినాథపురం సమీపంలో నిలిచిపోయిన కల్వర్టు పనులు

న్యూస్ బాక్స్

2న మఖరజోలలో శ్రీనివాస కల్యాణం

హరిపురం, మే 28(ఆంధ్రజ్యోతి): మఖరజోల గ్రామంలో జూన్ 2న శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో త్రిదండి చిన జీయర్ స్వామి శిష్యబృందం సమక్షంలో నిర్వహించనున్న ఈ వేడుక సాయం త్రం 4 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటలవరకు జరుగుతుందన్నారు. భక్తులు హాజరై కల్యాణాన్ని వీక్షించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

క్వింటాకు రూ.69

(మూడో పేజీ తరువాయి)

లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో ఈ మద్దతు ధర చాలదని కొంతమంది రైతులు పేర్కొంటున్నారు. ఆదాయ వనరులు అంతంత మాత్రం కావడంతో రానున్న నాలుగేళ్లలో జిల్లాలో వరి పంట విస్తీర్ణం తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు. ఉద్యాన పంటలవైపు రైతుల దృష్టి మార్చేలా చర్యలు చేపడుతున్నారు. ఒక మనిషికి రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.2.82లక్షలు ఉండగా, జిల్లాలో రూ.1.47లక్షలకు పరిమితమైంది. జిల్లాలో తలసరి ఆదాయం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒత్తిడి పెరుగుతోంది. జిల్లాలో రైతులు 95శాతం వరి పండిస్తున్నారు. సుమారుగా ఒక రైతు ఎకరా 20సెంట్లు వరకు వరిని పండిస్తున్నారు. ఎకరాకు 25బస్తాల దిగుబడి రాగా.. రూ.45వేల వరకు ఆదాయం వస్తోంది. కాగా ఖర్చులకే ఇందులో రూ.25వేల వరకు పోతోంది. రైతులకు అంతంత మాత్రంగానే ఆదాయం మిగలడంతో ఉద్యాన పంటలు సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అరటి, బొప్పాయి, కొబ్బరి, జామ, కోకో, పామాయిల్ తదితర పంటలు పెంచాలని అవగాహన కల్పిస్తున్నారు. ఉద్యాన సాగుకు అవసరమైతే సబ్సిడీలు అందించేందుకు సన్నద్ధమవుతున్నారు. వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు.. లాభదాయకమైన ఉద్యాన పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నా మని వ్యవసాయశాఖ సహాయ సంచాల కులు బీవీ తిరుమలరావు తెలిపారు.

రైతులకు ఊరట



పంటలకు మద్దతు ధర పెంచుతూ.. కేంద్రం రైతులకు ఊరట కల్పించింది. ఈ పెంపు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రైతులకు వడ్డీ రాయితీని కూడా ప్రకటించడం హర్షణీయం. రైతుల తరుపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

దివ్యాంగుల 'సదరం' పాట్లు

- డిజిటల్ అసిస్టెంట్ రాకపోవడంతో ఇబ్బందులు

నరసన్నపేట, మే 28(ఆంధ్రప్రదేశ్): స్థానిక ఏరియా ఆసుపత్రిలో సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలనకు వచ్చిన దివ్యాం గులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధ వారం సారవకోట మండల దివ్యాంగులు సదరం శిబిరానికి హాజరయ్యారు. అంగవైకల్యం పరీక్షించే ఆర్థోపెడిక్ వైద్యులు హాజరైనప్పటికీ డిజిటల్ అసిస్టెంట్ రాకపోవడంతో దివ్యాంగులు మధ్యాహ్నం 2 గంటలు వరకు నిరీక్షించారు. వర్షంలో ఇబ్బందులు పడుతూ వచ్చిన దివ్యాంగులు ఇక్కడ కూడా ఎక్కువ సమయం వేచి ఉండేందుకు అవస్థలు పడ్డారు. ఈ విషయాన్ని ఆర్థోపెడిక్ యశస్విని ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. డిజిటల్ అసిస్టెంట్ గైర్హాజరుపై ఆరా తీయగా పోలాకి మండలానికి చెందిన దివ్యాంగుల పరిశీలన పూర్తి కావడంతో ఎంపీడీవో రవికుమార్ ఆదేశాలతో సచివాలయంలో విధులకు హాజరైనట్లు తెలిసింది. మధ్యాహ్నం మరో డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించగా ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు.


సదరంలో ధ్రువీకరణ కోసం పడిగాపులు కాస్తున్న సారవకోట మండల దివ్యాంగులు

వర్షాకాలం వస్తే భయమే!

(మూడో పేజీ తరువాయి)

పడి మృత్యువాత పడుతున్నాయి. పొలాల్లో కూడా విద్యుత్ వైర్లు తెగిపడి.. రైతులు మృతి చెందిన ఘటనలు ఉన్నాయి.

- గతేడాది మెళియాపుట్టి మండలం గోకర్ణపురం గ్రామానికి చెందిన చింతాడ జగ్గారావు, భార్య లలిత ఇంటి పనులు చేస్తుండగా.. విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు కుమార్తెలు అనాథలుగా మిగిలారు.
- గతేడాది బందపల్లి గ్రామానికి చెందిన లైన్‌మెన్ సుదర్శన్ చాపరలో విద్యుత్ పనులు చేస్తుండగా.. షాక్‌కు గురై అస్వస్థత చెందారు.
- గతేడాది చాపర గ్రామానికి చెందిన తంగుడు రమేష్‌కు సంబంధించిన ఆవు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.
- రెండేళ్ల కిందట మర్రిపాడు-సి గ్రామానికి చెందిన నక్క దేవిప్రసాద్ టవర్ విద్యుత్ పనులు చేస్తుండగా.. షాక్ గురై మృతి చెందాడు.
- తాజాగా సోమవారం కంచిలి మండలం తలతంపర పంచాయతీ సామంతపుట్టుగ(చిల్లాపుట్టుగ)లో విద్యుత్ షాక్‌కు గురై చిల్లా ఈశ్వరరావు (28), బహడపల్లి నందిని (12), నొలియా కృష్ణ (3) మృతి చెందారు.


విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన ఆవు (ఫైల్

జాగ్రత్తలివీ..

ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్ల నుంచి కనీసం 10 అడుగుల దూరంలో ఉండాలి. విద్యుత్ తీగలు తెగిపోతే సంబంధిత అధికారులకు తెలియజేయాలి. విద్యుత్ వైర్లు లేని ప్రాంతాల్లో పశువు లను మేతకు తీసుకెళ్లాలి. షాక్ కొట్టిన వ్యక్తి నేరుగా ముట్టుకోకుండా.. కర్ర లేదా ప్లాస్టిక్ వస్తు వులు వినియోగించాలి. తక్షణమే సీపీఆర్ చేసి.. వైద్య సేవలు అందించాలి. ఇళ్లకు ఎర్త్‌వైర్ పెటు కోవాలి. విద్యుత్ స్తంభాలను, వైర్లను ముట్టుకోరాదు. ఇళ్ల మేడపై దుస్తులు ఆరబెట్టేందుకుగానూ సర్వీసు వైర్లు తగలకుండా.. జాగ్రత్తలు తీసుకోవాలి. ఉత్సవాలు, పెళ్లిళ్ల సమ యంలో ఎలక్ట్రీషియన్ అందుబాటులో ఉండాలి. విద్యుత్ వినియోగం, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలి. నీటితో సంబంధం లేని విద్యుత్ పరికరాలను వినియోగించాలి. విద్యుత్ మరమ్మతులు చేయడానికి ముందే సరఫరా నిలిపేయాలి. ఓవర్ లోడ్ లేకుండా చూసుకోవాలి. పాతవైర్లను మార్చు కోవాలి. ఇన్సులేషన్ గ్రౌండింగ్ ద్వారా విద్యుత్ ప్రమాదాలు నివారించు కోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

బాత్‌రూమ్‌లో సెల్‌ఫోన్ కెమెరా

(మూడో పేజీ తరువాయి)

వచ్చారు. కొద్దిసేపటి తర్వాత ఆమె కార్యాలయంలోని బాత్‌రూమ్‌కు వెళ్లగా.. పక్కనున్న పురుషుల బాత్‌రూమ్ నుంచి సెల్‌ఫోన్‌లో ఎవరో వీడియో చిత్రీకరిస్తున్నట్టు గుర్తించారు. ఆ ఫోన్ కంప్యూటర్ ఆపరేటర్ సువ్వారి సన్యాసిరావుదిగా గుర్తించి.. వెంటనే తహసీల్దార్ వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు. ఆ వీడియోను డిలీట్ చేయించారు. దీనిపై సన్యాసిరావును పిలిచి తహసీల్దార్ విచారించగా మౌనం దాల్చాడు. వెంటనే ఆ మహిళా వీఆర్వో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేసి కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సన్యాసిరావును కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ సన్యాసిరావు బాగోతం వెలుగు చూడడంతో మరికొంత మంది మహిళా ఉద్యోగులు తమకు గతంలో జరిగిన ఘటనలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. నాలుగేళ్లుగా ఈ దుశ్చర్యకు పాల్పడుతున్నాడని.. ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నాడని వాపోయారు. సన్యాసిరావుపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. మండలంలో ప్రభుత్వ భూములకు తప్పుడు పొజిషన్ ధ్రువపత్రాలు ఇవ్వడంతో కోర్టు కేసులు నడుస్తున్నాయి. సన్యాసిరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌లేవీ?

- వినతులిచ్చినా స్పందించిన రైల్వే అధికారులు
- ఇదీ పూండి రైల్వేస్టేషన్ దుస్థితి..
- ఇబ్బందులు పడుతున్న మూడు మండలాల ప్రయాణికులు

వజ్రపుకొత్తూరు, మే 28(ఆంధ్రజ్యోతి): చారిత్రక ప్రసిద్ధి కలిగిన పూండి రైల్వే స్టేషన్ నుంచి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. అయితే ఇప్పటి వరకు కేవలం పాసింజర్ రైళ్లను మాత్రమే నిలుపుదల చేస్తుండడంతో దూరప్రాంతాలకు వెళ్లేందుకు ఇతర రైల్వే స్టేషన్లపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ స్టేషన్ మీదుగా ఎక్స్‌ప్రెస్‌లు వెళుతున్నా హాల్ట్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఈ రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని అనేక పర్యాయాలు సంబంధిత అధికారులకు వినతులిచ్చినా అవి బుట్ట దాఖలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వజ్రపుకొత్తూరు, నందిగాం, సంతబొమ్మాళి మండలాల ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉండేది పూండి స్టేషన్. కేవలం ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వచ్చే పాసింజర్ రైళ్లు మాత్రమే ఈ స్టేషన్‌లో నిలుపుదల చేస్తున్నారు. కరోనాకు ముందు పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల చేసేవారని, ఆ తరువాత దీనికి ఇక్కడ స్టాప్ లేకుండా రైల్వే అధికారులు నిర్ణయం తీసుకోవడంతో ఈ ప్రాంతీయులు ప్రయాణాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం బరంపూర్- విశాఖ, భువనేశ్వర్-విశాఖ, భువనేశ్వర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లను నిలుపు దల చేయాలని స్థానికులు రైల్వే అధికారులకు, సంబంధిత మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చినా ఇప్పటి వరకు స్పందించిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తమవుతోంది. ప్రతి రోజు వందల సంఖ్యలో ప్రయాణికులు ఈ ప్రాంతం నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ఇతర దూర ప్రాంతాలకు వెళుతుంటారు. అయితే పూండి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో వీరంతా పలాస, నౌపడా రైల్వే స్టేషన్‌లకు వెళ్లి రైలు ఎక్కాల్సి వస్తోందని, దీంతో అదనపు వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కుటుంబాలతో ప్రయాణాలు చేయడం తీవ్ర ఇబ్బందిగా మారుతోం దన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


పూండి రైల్వే స్టేషన్

ఇబ్బందులు పడుతున్నాం



పూండి రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. మూడు మండలాలకు ఎంతో అనుకూలమైన ఈ స్టేషన్‌పై అధికారులు శీతకన్ను వేయడం సరికాదు. ప్రయాణికులు ఎక్స్‌ప్రెస్‌ల కోసం పలాస, నౌపడ స్టేషన్‌లపై ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఎక్స్‌ప్రెస్‌లను నిలుపుదల చేయాలి.

-రంధి రాంబాబు, పూండి

ఎక్స్‌ప్రెస్‌లను నిలపాలి



పూండి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలి. నిత్యం ఈ ప్రాంతం నుంచి ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. పూండి పరసర గ్రామాల ప్రజలు విశాఖపట్నం వెళ్లాలన్నా ఎక్స్‌ప్రెస్ రైలు సదుపాయం లేకపో వడం బాధాకరం. అధికారులు స్పందించాలి.

-వెంకటరెడ్డి, వెంకటాపురం